www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం
14 జూలై 2025




అమ్మ ప్రేమ అనంతం
అమ్మ మాట అమృతం
అమ్మ కరుణ అపారం
అమ్మ అనే భావం అనిర్వచనీయం

తల్లిని మించిన దైవం లేదు
భువిలో వెలసిన మమతల కోవెల అమ్మ
ఇలపై కురిసిన అనురాగ వర్షిణి అమ్మ

మానవాళి మనుగడకి అవలంబం ధరిత్రి
కల్లోల సంసార సాగర జనిత
-సుధ తరంగం జనయిత్రి

మహాత్మునికి తల్లి పుతలీ బాయి
పరమాత్మునికే జన్మనిచ్చింది
మాత దేవకీ మాయి

పసి హృదయానికి లయ నేర్పేది
అమ్మ లాలిత్యం

అలసిన మనసుకు స్వాంతన నిచ్చేది
అమ్మ సాన్నిహిత్యం

పదిమంది బిడ్డల పెంపకంలో
పరాకెరుగని తల్లి
ముది వయసున పిల్లల చిరాకుతో తల్లడిల్లేను
చేయరాదు జీవితాన ఏనాడూ అమ్మని నిరాదరం
దివ్య పద మందిన అమ్మ దీవెనలే
మనకు నిరతాక్షతం

## నా మాతృమూర్తికి జన్మదిన శుభాకాంక్షలు

Ramesh Pendyala



ఉజ్జయినీకి ప్రత్యేక పూజలు

మహంకాళి బోనం సమర్పించిన భక్తులు

పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం

పాల్గొన్న మంత్రులు

తరలివచ్చిన భక్తులు

3లో





# శిగాలూగిన లష్కర్



## అంగరంగ వైభవంగా బోనాల జాతర

# శిగలూగిన లష్కర

**కలంజ్యోతి, సికింద్రాబాద్ :**



సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. అమ్మవారి జాతర సందర్భంగా లష్కర్ అధ్యాత్మిక శోభ సంతరించుంది. మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. మహంకాళి బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి ఉదయం 4.10 నిమిషాలకు గంటలకు రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారి బోనం సమర్పించారు. ఉదయం 11.40 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావ్, ఈవో గుత్తా మనోహర్ రెడ్డి సీఎంకు స్వాగతం పలికారు.

అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల కోసం, వీఐపీల కోసం వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. మహంకాళి అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధానంగా పోలీస్ అధికారులు ప్రశాంత వాతావరణంలో జాతర జరిగేలా ఏర్పాట్లు చేశారు. జలమండలి ఆధ్వర్యంలో అధికారులు తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తీసుకున్నారు. జాతరను తిలకేంచేందుకు వివిధ ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు.

### మౌలిక వసతులు కల్పించిన జీహెచ్ఎంసీ


జీహెచ్ఎంసీ సిబ్బంది, వివిధ విభాగాల వాలంటీర్లు క్యూలైన్లలో ఉన్న భక్తులకు, బోనాల సమర్పించే మహిళలకు తాగునీటిని అందించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయ సహకారాలు అందించారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో భక్తులకు ప్రసాదాల పంపిణీ చేశారు. దేవాలయంలోకి వచ్చిన భక్తులు సాఫీగా బయటకు వెళ్లేందుకు ఆలయంలో మరో రెండు ద్వారాలు ఏర్పాట్లు చేసి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుంగా ఏర్పాట్లు చేశారు. వీఐపీలు అమ్మవారిని దర్శించుకుంటున్నప్పటికీ కూడా ఆ సమయంలో బోనాల క్యూలైన్ నిలిపివేయకుండా అమ్మవారికి బోనాల సమర్పించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. గతంతో పోలిస్తే ఈ ఏడు లక్షలాదిగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. దీంతో అమ్మవారి ఆర్చి గేటు వద్ద భక్తులు పెద్ద ఎత్తున రావడంతో తోపులాట జరిగింది. పోలీసులు వారిని కంట్రోల్ చేయలేక అవస్థలు పడ్డారు.

### అమ్మవారి సేవలు నేతలు..

ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా అమ్మవారిని రాష్ట్రమంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గణేశ్, వరంగల్, సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమా దర్శించుకున్నారు. కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జీహెచ్ఎంసీ నగర్ కమిషనర్ కర్ణన్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, హైకోర్టు జడ్జి నంద, మాజీ ఎంపీ అంజన్ కుమార్ రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్, అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు.

### ఆకట్టుకున్న రకాల బోనాలు

ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి భక్తులు, మహిళలు, శివసత్తులు బోనాలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. శివసత్తులు వివిధ రకాల వేషధారణలతో బోనాలను తలపై పెట్టుకొని నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాల సమర్పించారు. శివసత్తుల బోనాలను అధికారులను దేవాలయంలోకి అనుమతించారు. ఈ బోనాల సమర్పణతో లష్కర్ ఆధ్యాత్మిక శోభతను సంతరించుకున్నది.






## కరాటేలో అదరగొట్టిన చిచ్చర పిడుగులు

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** తిమ్మరాయినిపహాడ్, చంద్రుతండాకి చెందిన, జాన్వీ, గీతిక ఆరేళ్ల వయసు నుండే కరాటేలో రాణించాలని తల్లిదండ్రులు కలలుగన్నారు. వెంటనే కరాటే మాస్టర్ రమేష్ శిక్షణకు జాన్వీ, గీతికను పంపించారు. ఓ వైపు చదువులో రాణిస్తూ, మరోవైపు కరాటేలో సైతం తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. అంతేకాదండోయ్ తమిళనాడు అవడిలో జరిగిన పోటీలలో సైతం పాల్గొని ఎన్నో పతకాలు ప్రశంస పత్రాలను అతిచిన్న వయసులోనే అందుకుని అందరిచేత ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రస్తుతం 2వ, 4వ, తరగతి చదువుతున్న జాన్వీ గీతిక తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మరింతగా కరాటే, విన్యాసాలలో రాణించేందుకు (తమిళనాడు అవడి) శిక్షణ అందుకుంటున్నారు. ప్రస్తుతం చిన్నారులు మొబైల్ ఫోన్ లకు అతుక్కుపోతున్న క్రమంలో, తన తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు, పాటుపడుతున్న కృషి అభినందనీయం. ఇప్పటికే ఎన్నో అవార్డులను సాధించిన జాన్వీ, గీతిక భవిష్యత్ లో భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పడమే తన ముందున్న లక్ష్యంగా తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ రమేష మాట్లాడుతూ.. జాన్వీ, గీతికలో ఉన్న క్రీడా స్ఫూర్తి నేటి చిన్నారులకు ఆదర్శనీయమని, వారు మరిన్ని పతకాలు సాధించేందుకు ప్రస్తుతం తాను శిక్షణ అందిస్తున్నానని తెలిపారు.



## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వల్లిగారి కృష్ణ అన్నారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నవారికి ఆర్థికసాయంగా నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజురెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైందని తెలిపారు. ఈ చెక్కును ఆదివారం లబ్ధిదారుడికి అందజేశారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం అభినందనీయం

### ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం అభినందనీయమని నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో అదే పాఠశాలలో 1986 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పాల్గొని స్నేహితులు ఒకే చోట కలుసుకోవడం వల్ల వారిలో స్నేహభావం మరింతగా పెంపొందుతుంది అన్నారు. ప్రతి విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని ఆ దశను మళ్లీ నెమరు వేసుకోవడానికి స్నేహితులు అందరూ ఒకే చోట కలుసుకోవడం వల్ల బాల్యం గుర్తుకు వస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి కలయికలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చదువుకున్న పాఠశాలకు తమకు తోచిన సహాయం అందించినందుకు ఆయన అభినందించారు. పూర్వ విద్యార్థులు ఆరో ప్లాంట్ నిర్వహణ కోసం రూ.20వేల ఆర్థిక సాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకి అందించారు. అదేవిధంగా గగ్గలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రెండు క్రికెట్ కిట్స్ అందచేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ స్నేహితులంతా ఒకే చోట కలుసుకోవడం తోపాటు క్రికెట్ కలిసి ఆడటం ద్వారా 55 సంవత్సరాల వయసులో కూడా తాము క్రీడలు ఆడడమే కాకుండా భవిష్యత్ తరాలకు క్రీడల ప్రాముఖ్యతను స్నేహ భావాన్ని సమాజానికి అందించడమే ఈ పోటీల నిర్వహణ అని పూర్వ విద్యార్థులు సయ్యద్ ఫసియుద్దీన్, నాగరాజు, శివకుమార్, విక్రం, రవీందర్ రావు, బాలరాజు తదితరులు అన్నారు.



# సిగాచి బాధితుల వివరాలు ప్రకటించాలి

### తెలంగాణ పౌర సమాజ నిజనిర్ధారణ బృందం



**కలంజ్యోతి, పఠాన్ చెరు :** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో మృతి చెందిన కార్మికుల వివరాలతో పాటు గాయపడిన, గల్లంతైన కార్మికుల పేర్లతో పాటు ప్రమాదం నుంచి బయటపడిన వారి వివరాలను వెంటనే అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ పౌర సమాజ నిజనిర్ధారణ బృందం డిమాండ్ చేసింది. ఆదివారం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కలపాల బాబూరావు నేతృత్వంలో ఆ బృందం.. గల్లంతైన కార్మికుల కుటుంబ సభ్యులను పరామర్శించింది. పరిశ్రమ వద్ద ప్రమాదానికి గల కారణాలను సేకరించింది. ఈ సందర్భంగా బాబూరావు మీడియాతో మాట్లాడారు. అన్ని ప్రభుత్వాలు అధికార యంత్రాంగాలు కార్మికుల భద్రతను గాలికి వదిలేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే చర్యలకు ఆదేశించి మళ్లీ షరా మామూలుగా విషయాన్ని వదిలేస్తున్నారని ఆరోపించారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదం రసాయనిక ప్రమాదం కాదని, కేవలం పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే సెల్యులోజ్ డస్ట్ తోనే జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ లతో నియమించిన హై లెవెల్ కమిటీలో కనీస టెక్నికల్ అవగాహన లేని అధికారులు ప్రమాద కారణాలను ఏ విధంగా పసిగడతారని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరి చూస్తుంటే పరిశ్రమ యాజమాన్యానికి సహకరిస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. యంత్రాల మీద కనీస శిక్షణ అవగాహన లేని తాత్కాలిక కార్మికులను నియమించుకోవడం తో ప్రమాదం జరిగిందని వివరించారు. పూర్తిగా ప్రభుత్వ నిబంధనలను విస్మరిస్తూ ప్రమాదానికి కారణమైన కంపెనీ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికులతో పాటు ఆచూకీ లేని కార్మికులకు వెంటనే రూ . కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా గాయపడిన కార్మికులకు అందరికీ నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది వసుధ నాగరాజు, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కోకన్వీనర్ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, అశోక్ కుమార్, అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ ఉస్మాన్, మజీద్ లతో పాటు తదితరులున్నారు.

## అంజన్నను దర్శించుకున్న అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ మెంబర్

**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా అడ్వైజర్ కమిటీ మెంబర్ బుర్ర ఆంజనేయులు గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో - వీ6 వెలుగు జగిత్యాల ఇంచార్జ్ రాజేష్, మల్యాల, కొడిమ్యాల రిపోర్టర్లు గాండ్ల వేణు, బూస గణేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఇది ఉత్సాహంగా ఉండబోతుంది

కోలీవుడ్ యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ నటిస్తున్న చిత్రాల్లో 'హృదయ పూర్వం' ఒకటి. ఈ సినిమాలో మోహన్‌లాల్ హీరోగా నటిస్తుండగా.. బసితా జోసెఫ్, సంగీత్, సంగీత, లాలూ అలెక్స్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక మోహన్ లాల్ సరసన మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాకు సత్యన్ అంతిక్కాడ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తుండగా.. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన అప్డేట్స్ అన్ని ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక ఈ చిత్రం ఎప్పుడెప్పుడు వస్తుందా? స్క్రీన్‌పై మాళవిక, మోహన్ లాల్‌ను చూద్దామా అని నెటిజన్లు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో.. తాజాగా, 'హృదయపూర్వం' మూవీ మేకర్స్ రిలీజ్ తేదీ ప్రకటించి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ సినిమా ఆగస్టు 28న రాబోతున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్‌ను షేర్ చేశారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ మాళవిక "ఆగస్టు 28న థియేటర్స్‌లో కలుద్దాం. ఇది చాలా అందంగా, ఉత్తేజకరంగా ఉండబోతుంది" అనే క్యాప్షన్ జత చేసింది.